తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
14 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :



## అభివృద్ధి, సంక్షేమంపై క్షేత్రస్థాయి
# పర్యవేక్షణ ఉండాలి

- అధికారులు విధులు విస్మరిస్తే వేటు తప్పదు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాల పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవుల వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవుల్లో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజ్ చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని మిగతా 6లో..

# అకాల వర్షం... అపార నష్టం!

- కల్లాలలో తడిసిన మొక్కజొన్నలు...
- దెబ్బతిన్న పత్తి చేలు...
- ఏరడానికి సిద్ధంగా ఉన్న పత్తి తడిసి నల్లబారుతున్న వైనం..
- జాలువారి పోతున్న పత్తి చెట్లు..
- ఆందోళనలో గ్రామాలలోని అన్నదాతలు...
- ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకోలు





చెన్నారావుపేట, అక్టోబర్ 13 (జనం సాక్షి): అకాల వర్షం రైతన్నలకు అపార నష్టాన్ని మిగిల్చింది. కల్లాలలో పరదాలు కప్పి పెట్టిన మొక్కజొన్న రాశులు వర్షంతో తడిసి ముద్దయ్యాయి. అంతేకాక పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో గ్రామాలలోని రైతులు తమ కళ్ళేదుటే వేల రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామాలలోని రైతులు కల్లాలలో ఆరబోసిన మొక్కజొన్నలు అదేవిధంగా మొక్కజొన్న రాశుల పై పరదాలు కప్పి పెట్టిన వాటి కింద వర్షపు నీరు చేరడంతో మొక్కజొన్నలు మొత్తం తడిసి ముద్దయ్యాయి. దీంతో తడిసిన మొక్కజొన్నలను మొలకెత్తకుండా మళ్లీ తిరిగి ఆరబెడుతున్నారు. అలాగే గ్రామాలలో రైతులు వేసిన పత్తి పంటలు నీటితో తడిసిపోయాయి. ఏరడానికి సిద్ధంగా ఉన్న పత్తి మొత్తం చెట్లపైనే తడిసిపోయింది. దీంతో ఏరడానికి సిద్ధంగా ఉన్న పత్తి మొత్తం నల్లబారి పనికి రాకుండా పోతుందని పత్తి చెట్లు కూడా జాలువారి ఎండిపోతాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమటోడ్చి పండించిన మొక్కజొన్న, పత్తి పంటలు చేతికి అందివచ్చే సమయానికే అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చిందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం అకాల వర్షంతో గ్రామాలలో నష్టపోయిన మొక్కజొన్న, పత్తి పంటలను వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామాలలోని రైతన్నలు వేడుకుంటున్నారు.

# భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- మహమ్మదాబాద్ గ్రామస్తులు కలెక్టర్ కు సన్మానం



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13 (జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్.ఐ. లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డ్రగ్స్ నిర్మూలన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి, డీఎస్పీ, ఎక్సైజ్ అధికారులు, విద్యాసంస్థల హెచ్ఓడీలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితర విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన సదస్సులు, ప్రేరణాత్మక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, చికెన్ సెంటర్లు, రెస్టారెంట్లు వంటి ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం విస్తృతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతిగృహాలలో ప్రార్థనా సమయాల్లో డ్రగ్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్, డీఈఓ దక్షిణామూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకట్ లకావత్, జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసరావు, సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, ఆర్సీఓలు, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమా రాణి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ**

**తొర్రూరు,అక్టోబర్ 13 (జనంసాక్షి):** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 3వ రోజున ఉదయం 5:30 గంటలకు శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి వాలంటీర్లకు శారీరక వ్యాయామ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో శుభ్రత కార్యక్రమం ఘనంగా మునుకుంట్ల యాదలక్ష్మీ గారి ఆధ్వర్యంలో 50 మంది వాలంటీర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాస్పిటల్ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతం, రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ మొక్కలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పారు. సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనానికి దోహదని, కావున ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకొని ఇంటి ఆవరణంలో ఉన్న పిచ్చి




మొక్కలను, ముళ్ళమొక్కలను తొలగించుకోవాలని సూచించారు. వయ్యారి భామ వంటి మొక్కల నుండి విడుదల అయ్యే పరాగరేణువుల వల్ల శ్వాస సంబంధమైన వ్యాధులు కలుగుతాయని కావున హానికరమైన మొక్కలను తొలగించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను ఆరోగ్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చైతన్య, రజిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూజ, లావణ్య, భవాని, శ్రావ్య, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు

- ఆస్తి కోసం వేధిస్తున్న పరిస్థితి
- కలెక్టర్కు, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
- ఇప్పటికైనా న్యాయం చేయాలని వేడుకుంటున్న వృద్ధ దంపతులు

**వరంగల్ బ్యూరో ,అక్టోబర్ 13 (జనంసాక్షి) :** ఆస్తికోసం వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోకుండా వారిని నిరంతరం వేధిస్తున్న కొడుకు నుంచి తమకు న్యాయం జరగాలని రక్షణ కావాలని వృద్ధ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.. వివరాల్లోకి వెళితే సంఘం మండలం నల్లబెల్లి శివారు కొత్తపల్లి గ్రామానికి చెందిన కూస కొమురయ్య సుభద్ర వృద్ధ దంపతులు సోమవారం తమ ఆవేదనను వెల్లడించారు.తమ కొడుకు కూస రవి తమను పట్టించుకోవడంలేదని తమకున్న రెండు ఎకరాల భూమి అమ్ముకోనియ్యకుండా చేయడమే కాకుండా తమను నిరంతరం అన్ని రకాలుగా వేధిస్తున్నట్లు వృద్ధ దంపతులు కొమురయ్య సుభద్ర వివరించారు.తమ కొడుక్కి ఆరెకరాల భూమి పంచి ఇచ్చినట్లు చెప్పారు.తమ పేరు మీద రెండు ఎకరాల భూమి ఉండగా గత రెండు సంవత్సరాలుగా తమ భూమిని తాము అమ్ముకోనియకుండా అడ్డుపడడమే కాకుండా దాడులు చేసి గాయపరుస్తున్నట్లు రోదించారు. ఈ విషయమై 15 నెలల క్రితం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతకుముందు స్థానిక సంగం పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసి తమకు న్యా యం చేయాలని వేడుకున్నట్లు వృద్ధా దంపతులు వివరించారు.అయినా కూడా ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అంతే కాకుండా ప్రస్తుతం వరంగల్ లోని ఆరుషి హాస్పిటల్లో కొమురయ్య శస్త్ర చికిత్స చేయించుకుని హాస్పిటల్ లోనే 11 రోజు లుగా ఉంటున్నట్లు తెలిపాడు. హాస్పిటల్ ఖర్చులు పెరిగి తమ వద్ద ప్రస్తుతం చిల్లిగా కూడా లేదని ఉన్న పొలాన్ని అమ్ము కొని వైద్యం కోసం ఖర్చు చేసుకుందామని ఉం టే తమ పొలాన్ని అమ్మనీయకుండా కొడు కు రవి తీవ్ర ఆటంకం పరచడమే కాకుండా బెదిరిస్తున్నట్లు కొమురయ్య సు భద్ర దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు.తమ కూతురు రమ ఇప్పటి వరకు తమల్ని చూసుకుంటుందని ఇప్పటికైనా తాము పొలాన్ని అమ్ముకు నేలా తమ ఆరోగ్యాలని కాపాడుకునేలా ప్రభుత్వం తమకు న్యాయం జరిగేలా చేయా లని వృద్ధులు కొమురయ్య సుభద్ర సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.



## 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి

# క్రీడలకు ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థుల ఎంపిక





**పర్వతగిరి అక్టోబర్ 13 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీలో నిర్వహించిన రాష్ట్ర ఎంపిక ట్రయల్స్‌లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ ట్రయల్స్‌లో మొత్తం 80 మంది పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఆర్డీఎఫ్ ఆర్చరీ అకడమీ విద్యార్థులు వివిధ వయో విభాగాల్లో అగ్రస్థానాలు సాధించారు. అండర్-19 విభాగంలో పి. వినయ్ (1వ ర్యాంక్), ఎం. అజయ్ (3వ ర్యాంక్), బి. కరుణాకర్ (4వ ర్యాంక్), అండర్-19 బాలికల విభాగంలో టింకీ (1వ ర్యాంక్) నిలిచారు. అండర్-17 బాలుర విభాగంలో బి. వినయ్ (1వ ర్యాంక్), అశ్విత్ (2వ ర్యాంక్), అవినాష్ (3వ ర్యాంక్), రామ్‌చరణ్ (4వ ర్యాంక్), అండర్-17 బాలికల విభాగంలో బి. మానస (1వ ర్యాంక్), పి. ఉషారాణి (2వ ర్యాంక్) ప్రతిభ కనబరిచారు. అండర్-14 బాలుర విభాగంలో బి. సిద్ధు (4వ ర్యాంక్), బాలికల విభాగంలో సహస్ర (1వ ర్యాంక్) నిలిచారు. అండర్-14 రికర్వ్ విభాగంలో సాత్విక్ (1వ ర్యాంక్), యమన్ (3వ ర్యాంక్), చేతన్ (4వ ర్యాంక్), అలాగే అండర్-17 రికర్వ్ విభాగంలో జగన్ (1వ ర్యాంక్), అభిరామ్ (2వ ర్యాంక్) ప్రతిభ కనబరిచారు. ఈ రాష్ట్ర ఎంపిక ట్రయల్స్ అక్టోబర్ 12, 2025న ఎస్‌జిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య మరియు ఆర్డీఎఫ్ ప్రిన్సిపాల్ ఎ. జనార్ధన్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తయ్యాయి. విద్యార్థుల ప్రతిభను తీర్చిదిద్దడంలో ఆర్చరీ కోచ్ బండారి భరత్ కీలక పాత్ర పోషించారు. ఈ విజయంపై కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.



## కలెక్టరేట్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల కేసు నమోదు

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** హనుమకొండ కలెక్టరేట్లో ఒక దారుణమైన ఘటన చోటు చేసుకుంది, మహిళా ఉద్యోగిని పై ఒక సీనియర్ అసిస్టెంట్ అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. గత కొన్ని రోజులుగా మహిళా ఉద్యోగినిని హనుమకొండ కలెక్టరేట్ల లోనే ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అత్యాచారయత్నానికి కూడా పాల్పడినట్టు తెలిసింది.గత నెల రోజులుగా తనని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అధికారుల దృష్టికి కూడా బాధితురాలు తీసుకెళ్లినట్టు సమా చారం, అయితే కలెక్టరేట్లోనే తోటి మహిళా ఉద్యోగిని పై అత్యాచారం చేసేం దుకు ప్రయత్నించిన ఎస్టాబ్లిష్మెంట్ డిపార్ట్మెంట్లోని సీనియర్ అసిస్టెంటెట్ గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ దాడి నుండి తప్పించుకొని సుబేదారి పోలీస్ స్టేషన్లో బాధిత మహిళా ఉద్యోగిని ఫిర్యాదు చేసింది.దింతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేసిన అనంతరం ఇర్ఫాన్ సోహెల్ పై లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసారు.అయితే ఇర్ఫాన్ సోహెల్ ని కలెక్టర్ సస్పెండ్ చేశారు.కలెక్టరేట్ లోనే తోటి మహిళా సిబ్బం దిపై అత్యాచార ప్రయత్నం చేసాడు అనే దానిపై కేసు నమోదు కావడం, ఇప్పుడు వరంగల్లో చర్చనీయాంశంగా మారింది, గతంలో కూడా ఈ అధి కారి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్టు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

## నవీన్ రాజును కలిసిన మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** కొండ దంపతుల అనుచరుడు ,జిల్లా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజును సోమవారం వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా నవీన్ రాజ్ నూతనంగా ఏర్పడ్డ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ తోపాటు మండల కార్యవర్గం మాడిశెట్టి కొమురయ్య పటేల్, బండి లక్ష్మణ్ , గోపాలరావు, బసవరాజ్ సాంబయ్య, షబ్బీర్, లక్కర్స్ రాజ్ కుమార్, క్రాంతి, లలిత్, సంజీవ, మంద శీను, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వాన్నం

- ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 13(జనంసాక్షి):** జిల్లా లోని 50 మద్యం దుకా ణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత తెలిపారు. 01 ఎస్. టి. సామాజిక వర్గానికి కేటాయించగా, ఎస్సీ సామాజిక వర్గానికి 05, గౌడ సామాజిక వర్గానికి 13 కేటాయించగా, 31 జనరల్ కేటగిరి క్రింద ఉన్నాయన్నారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా మద్యం దుకాణానికి తక్కువ దరఖాస్తులు వచ్చినచో ఆర్.సి. నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఎలాంటి సందేహాలు ఉన్నా డి. పి. ఈ. ఓ. జనగాం ను సంప్రది ంచాలని, సందేహాలను నివృత్తి చేసుకోగలరని తెలియజేశారు.

## సింగరేణి సేవా సమితి ఉచిత శిక్షణ కోర్సులకై ఫ్యాకల్టీల ధరఖాస్తుల స్వీకరణ

**భూపాలపల్లి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి విద్యా కోర్సులైన కంప్యూటర్ , మగ్గం వర్క్, స్పోకెన్ ఇంగ్లిష్, బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్ , మల్టీ మీడియా , జ్యూట్ బ్యాగ్,ఓసి ప్రభావిత గ్రామాల మహిళలకు టైలరింగ్ వంటి కోర్సులను నేర్పించుటకు ఫాకల్టీ గా పని చేయుటకు ఆసక్తి,అర్హతఅనుభవం గలవారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ కే. మారుతి గారు తెలియ జేసారు.అర్హత , ఆసక్తి కలిగిన ఫ్యాకల్టీ సభ్యులు ఈనెల 25 తేదీ ధరఖాస్తులు చివరి తేదిగా నిర్ణయిం చారు. తమ దరఖాస్తులను తగిన అర్హత, అనుభవాల ,దృవపత్రలను, జతపరిచి పర్సనల్ విభాగం నందు అందజేయగలరని వారు తెలిపారు .

# భూపాలపల్లిలో ఘనంగా మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం తెలంగాణ తొలి శాసన సభాపతి, శాస న మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, సిరికొండ అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కేక్ కటింగ్ చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సిరికొండ అభిమానులు మాట్లాడుతూ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నిరుపేదల ఇంట్లో పల్లెనిద్రలు చేసి, ఆ ప్రాంత సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేవారని తెలిపారు. పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అభివృద్ధి చేస్తూనే, అందరి ఆదరాభిమా నాలు చూరగొన్నాడన్నారు. ఆయన హాయంలోనే భూపాలపల్లి జిల్లాగా మారి, అంచెలంచెలుగా అభివృద్ధి చెందిందని గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో భూపాలపల్లి నుండి మధుసూదనాచారిని గెలిపించుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు చేపట్టిన సిరికొండ అభిమానులు దగ్గరుండి వడ్డిస్తూ, తమ సేవలు అందించారు. జిల్లాకేంద్రంతో పాటు, నియోజకవర్గ పరిధిలో సిరికొండ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, లీడర్లు శశి కాంత్, ఖలీద్, అగుర్ల శ్రీనివాస్, సూర రాజేష్, సదానందం, మాకోటి ఓదెలు, కిరణ్, తాళ్ళ శ్రీనివాస్, సుధాకర్, అనిల్, రంజిత్, పూర్ణ యాదవ్, మహిళ నాయకురాలు మేకల రజిత, ఓరుగంటి లక్ష్మీ, జరుపుల గంగ, మియాపురం స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# అటవీపట్టాలు పొందిన రైతులందరికీ పంటరుణాలు ఇవ్వాలి

- **తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

**మహదేవపూర్ అక్టోబర్ 13 (జనంసాక్షి):** ప్రభుత్వమునుండి అటవీపట్టాలు పొందిన రైతులందరికీ పంటరుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మహదేవపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ల కు సోమవారమునాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మహాదేవపూర్ ,పలిమెల మండలాలకు సంబంధించిన ఆదివాసి రైతులు ప్రభుత్వంనుండి అటవి పట్టాలు పొంది ఉన్నప్పటికీ బ్యాంకులనుండి ఎలాంటి పంట రుణాలు కల్పించకపోవడంతో ఆదివాసి రైతులు చేసిన పంటను రక్షించు కోవడానికి ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద, మైక్రో ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంటమొత్తం తీసుకున్న అప్పు తీర్చడానికి సరిపోవటం లేదని అలాగే ఫెర్టిలైజర్స్ షాపులలో ఉద్దెర ఖాతాలు పెట్టి మందులు తీసుకొని మోసపోతున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అటవీ పట్టాలకు పంట రుణాలు ఇస్తావుంటే ఈ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇవ్వక పోవడం ఈ దుస్థితికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. అప్పుల ఊబిలో కోరుకుంటున్న రైతులను కాపాడాల్సిన కనీస బాధ్యతను కూడా అధికారులు ఇక్కడి పాలకులకు లేకపోవడం బాధాకరమని వెంటనే ఈ సమస్యను



సంబంధిత అధికారులతో పాటు పాలకులు పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు మాజీ ఉపసర్పంచ్ మడే సత్యనారాయణ ,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులుపెద్ది.శేఖర్, రామినేని రాజబాబు, తోలం బిక్షపతి మేడే సురేష్ జనగామ ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

# ట్రాన్స్ఫర్ స్టేషన్‌ల పనితీరు మెరుగుపడాలి

- **ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కమిషనర్**



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 13 (జనంసాక్షి):** ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనితీరు మెరుగుపడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి నగర పరిధి లోని ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న విధి నిర్వహణ ను ఐసిసిసి లో ఏర్పాటుచేసిన కెమెరాల ద్వారా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పోతన నగర్ బాల సముద్రం లో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు అనుసంధానమైన కెమెరాలను ఆ ప్రాంతం లో కొనసాగుతున్న శానిటేషన్ నిర్వహణ విధానాన్ని స్క్రీన్ లపై పరిశీలించారు. ఈ సందర్భంగా చరవాణి ద్వారా సి ఎం హెచ్ ఓ, ఈ ఈ లతో కమిషనర్ మాట్లాడుతూ రెండు ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో హుక్ లోడర్ల పని తీరు ఎలా ఉందని? అవి సరిగా పని చేస్తున్నాయా? చెత్త తరలింపు వాహనాలు ఎక్కువ సమయం ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో ఎందుకు నిలిచి ఉంటున్నాయని అడిగి తెలుసుకుకొని సూచనలు చేస్తూ చెత్త తరలింపు ఆటో వాహనాలు చెత్త ను డంప్ చేసి వెళ్ళిపోయేలా చూడాలని రెండు ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో ఉన్న అన్ని హుక్ లోడర్లు సమర్థవంతం గా పని చేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐటి మేనేజర్ రమేష్, ఐసిసిసి ఇంచార్జ్ తేజస్వి, డిజిటల్ ఇంజనీర్ నవ్య, ఆపరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్టీయూసీ ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని త్వరలోనే పూర్తి చేస్తా



**భూపాలపల్లి అక్టోబర్ 13 (జనంసాక్షి):** ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీకే 5 ఇంక్లైన్ గని నందు మెంబర్ షిప్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించడమైనది. కార్యక్రమానికిగా ముఖ్య అతిథులుగా సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, దాసు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు పలుసమస్యలను దృష్టికి తీసుకోచ్చారు, ఈ సందర్భంగా ధర్మపురి మాట్లాడుతూ. గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐఎన్టీయూసీ ఏవైతే వాగ్దానాలు, సొంత ఇంటి కల, పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్, మారు పేర్లు సరి చేయడం, కార్పొరేట్ మెడికల్ బోర్డు కూడా కార్మికులకు త్వరలోనే అందుబాటులోకి తెస్తామని, పిట్ స్థాయి నుండి కార్పొరేట్ వరకు ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని తప్పకుండా నెరవేరుస్తామని, కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, బ్రాంచ్ సెక్రటరీ రవికిరణ్, రాయమల్లు, సెంట్రల్ నాయకులు రాజేష్ ఠాగూర్, బీసీ,ఓబీసీ నాయకులు నవీన్, పిట్ సెక్రటరీ గట్టు రాజు, ఆనంద్, అజీమ్, సురేష్ అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అది కర్మయోగి గిరిజనులకు వరం లాంటిది



**నెరడిగొండ అక్టోబర్ 13 (జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆదికర్మ యోగి అభ్యాన్ కార్యక్రమం గిరిజన ప్రజలకు వరం కానుందని గ్రామ నోడల్ ఆఫీసర్ నవీన్ అన్నారు. సోమవారం రోజున అది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వాగ్దారి వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామంలోని మౌలిక సదుపాయాల కొరత వనరులను గుర్తించి యాక్షన్ ప్లాన్ ప్రణాలికను తయారు చేశారు. ఈ సందర్భంగా అధి కర్మ యోగి గ్రామ నోడల్ ఆఫీసర్ నవీన్ మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ ప్రజలకు వరం లాంటిదని,గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తగిన కార్యచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నోడల్ ఆఫీసర్ నవీన్ జీపీ సెక్రటరీ అంగన్వాడీ టీచర్ కవిత ఆశావర్కర్ అనిత గ్రామస్తులు పాల్గొన్నారు.

# వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బలరాం జాదవ్

**నేరడిగొండ అక్టోబర్13(జనంసాక్షి):** మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన యువకుడు కడారి వినోద్ కుమార్ ఆదివారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సోమవారం రోజున బాధితుడి ఇంటికి వెళ్లి ఎదిగిన కొడుకు చనిపోయాడు అనే బాధలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని మనోధైర్యాని కల్పించారు.



## ట్రస్మా స్టేట్ మెంటర్ అవార్డు అందుకున్న గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి):** హైదరాబాద్ లోని పంజాగుట్ట ఆడిటో రియం లో నిర్వహించిన ట్రస్మా స్టేట్ మెంటర్స్ అవార్డ్ - 2025-26 ను స్థానిక వశిష్ఠ హై స్కూల్ చైర్మన్ ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.ఈ అవార్డును రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఇటికల పురుషోత్తం చేతుల మీదుగా గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి , గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర ట్రస్మా సంఘం నాయకులు, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల వ్యాప్తంగా ఘనంగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి చారి జన్మదిన వేడుకలు

**టేకుమట్ల అక్టోబర్ 13 (జనంసాక్షి):** టేకుముట్ల మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, సిరికొండ అభిమానులు మండల కేంద్రంలో, గ్రామాల్లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు. అనంతరం ఆయన జన్మదినం కేకును కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో నేరెళ్ల రామకృష్ణ గౌడ్ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అలాగే సిరికొండ మొట్ట మొదటిగా స్పీకర్ హోదాలో జన్మదిన సందర్భంగా మండలంలోని బోర్నపల్లి గ్రామానికి జిల్లా కేంద్రం నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పించి నేటికీ 12 సంవత్సరాలు కావడంతో గ్రామస్తులు సిరికొండను గుర్తు చేస్తూ బస్సు డ్రైవరు, కండక్టర్కు సన్మానం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- లక్ష్మీనారాయణపురంలో విషాదం



**పాలకుర్తి, అక్టోబర్13(జనంసాక్షి):** బతుకు దెరువు కోసం హైదబాద్ కు వెళ్లి జీవనం సాగిస్తున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో ఆదివారం రాత్రి మృతి చెందాడు. దీంతో జనగాం జిల్లా మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో విషాదం అలుముకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మజ్జిగ అయిలుమల్లు, లలిత దంపతుల కుమారు డు రమేష్ (40) ఏడాది కిత్రం హైదరాబాద్ కు వెళ్లి బొలేరో వాహనం డ్రైవర్గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా, వెనుకనుంచి కారు ఢీకొట్టడంతో రమేష్ మృతి చెందినట్లు తెలిపారు. రమేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య. కూతురు కుమారుడు ఉన్నారు.

## ఈనెల 18న, జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

**- బీసీ రిజర్వేషన్లపై జరిగిన కుట్రకు వ్యతిరేకంగా బంద్**
**- బీసీ సంఘాల జేఏసి రాష్ట్ర నాయకులు పెదకాసు కుమారస్వామి,కట్ల విష్ణు**

**గూడూరు,అక్టోబర్13(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్లపై జరిగిన కుట్రకు వ్యతిరేకంగా ఈనెల 18న,జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్‌లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ బీసీ సంఘాల జేఏసి రాష్ట్ర నాయకులు పెదకాసు కుమారస్వామి,కట్ల విష్ణు అన్నారు.సోమవారం గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు బీసీ రిజర్వేషన్లపై జరిగిన కుట్రకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ను పాటించాలని కోరారు.బంద్ ను విజయవంతం చేసేందుకు ఈనెల17న,మండల కేంద్రంలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి సమావేశానికి బీసీ కుల సంఘాలు,ఉద్యోగ సంఘాలు,బీసీ మేధావులు, వృత్తి సంఘాల నాయకులు,బీసీ ప్రజా ప్రతినిధులు,యువతీ,యువకులు బీసీరైతులు ,సమస్త బీసీ ప్రజానీకం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.బీసీ కులాలు ఒకేగొంతుకగా రావాల్సిన సమయం ఆసన్నమైందని, విద్య,ఉద్యోగాలు, స్థానికసంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కోసం మండల వ్యాప్తంగా జరిగే ర్యాలీ, మహాధర్నా,నేషనల్ హైవే 365 దిగ్బంధంతో పాటు వాణిజ్య,వార్తక,వ్యాపార బంద్ కార్యక్రమాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా గుండా మల్లేష్ వర్ధంతి వేడుకలు

- నివాళులు అర్పించిన సిపిఐ శ్రేణులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 13, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో సోమవారం కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్యాలయంలో, రామాటాకీస్ ఎదురుగా గుండా మల్లేష్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి నాలుగుసార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఆయన సేవలందించారని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీ కార్యాలయాల్లో జయంతి వేడుకలు జరుపుతున్నామని అన్నారు. గుండా మల్లేష్ నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ఆయన మన మధ్యలో లేకపోవడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లానే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని లోటన్నారు. 1983,1985,1994 కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో ఒకసారి మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన గుండా మల్లేష్ భూమిలేని వారికి భూమి, ఇల్లు లేని వారికి ఇండ్లు పంచరన్నారు. సిపిఐ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలందించినటువంటి గుండా మల్లేష్ ఈరోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ బూటకపు ఎన్కౌంటర్లు జరిగినా అమరుల పార్థివ దేహాలను వారి కుటుంబాలకు అప్పగించి అంతిమయాత్రలు పూర్తి అయ్యే



వరకు అక్కడే ఉండేవారని, కార్మికుల కోసం, కర్షకుల కోసం, సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ సిపిఐ అగ్రనాయకత్వం గుండ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని ఈనాటి ప్రస్తుత పరిస్థితులలో గుండా మల్లేష్ లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, స్వామి దాస్, రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండ ప్రశాంత్ గుండా శంకర్ , గోలేటి రాయలింగు, కే తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మి కిరణ్ పాల్గొన్నారు.

# మంచినీటి బావిని పూర్చున వారిపైన చర్యలు తీసుకోవాలి

- ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**పర్వతగిరి అక్టోబర్ 13 (జనంసాక్షి):** పర్వతగిరి మండలం సోమారం గ్రామములో మంచి నీటి సౌకర్యం కోసం గత యాభై సంవత్సరాల క్రితము బావి తవ్వించారు. బావి ఒక గుంట వెడల్పు ఐదు గోలల లోతు నుండి రాతి కట్టడం నిర్మించారు. ఆ బావి చుట్టుగా ఆరుగజాల వెడల్పుతో పాటు ఫ్లాట్ ఫమ్ నిర్మించినారు. ఈ బావిలోని నీటిని చుట్టుప్రక్కల ప్రజలు వారి అవసరాల కోసం నాటినుండి వాడుకుంటున్నారు. గతములో ప్రభుత్వము ఈ బావిని ఒక గుంట స్థలములో వ్వడం జరిగినది,ఇట్టి బావి భూమిని ఆక్రమించుకోవలనే ఉద్దేశ్యముతో గడ్డం, పరుశరాములు, లావుడియ లచ్యునాయక్ లు కలిసి ఆదివారం సెలవు దినము కావున అధికారులు ఉండరని గమనించి దాదాపు మహ్యాహం 1:30 ని, లకు ఆ బావిని పూడ్చివేసి దాని పైన ట్రాక్టర్లతో మొరం పోసినారు, గతములో కూడ ఇదే విదముగా ఇదే బావిని కూల్చివేయగా గ్రామస్థులందరూ కలిసి బావిని తొవ్వించి యధావిధిగా రాతి కట్టడాన్ని కూడ వారితోనే నిర్మాణము



చేయించి నాము. ఏలాంటి అనుమతులు లేకుండా బావిని చెడగొట్టిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని, బావిని తొవ్వించి నీరు నిపించాలని పర్వతగిరి ఎంపిడిఓ శంకర్ నాయక్, సోమారం గ్రామ పంచాయితీ కార్యదర్శి కి వినతి పత్రము ఇర్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్, జంగిలి బాస్కర్ మాజీ ఉప సర్పంచ్, జంగిలి బాబు, వేమునూరి సదానందం, కుమ్మా జెల్ల రాంబాబు, నాల్లం అశోక్, ఎస్ కె అహ్మద్, యాకుబ్ పాషా, సర్దార్ పాషా , బిచ్చ చల్లా, శేఖర్, రాపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిఎం మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు అందరూ నీతి నిజాయితీగా ఉంటూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమ విధులను నిర్వర్తించాలని,సంస్థలో పారదర్శకత,బాధ్యత వంటివి తీసుకురావడానిక ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005 సంవత్సరంలో అక్టోబర్ 12న దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చిందని, సమాచార హక్కు చట్టం అంటే ప్రజలు ఎవరైనా ప్రభుత్వ సంస్థల నుండి వారికి కావలసిన సమాచారాన్ని పొందడం,ఒకవేళ సమాచారం అందించకపోతేకి జరిమానా,శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంఎస్ సత్య నారాయణ, ఏజిఎం ఫైనాన్స్ బీభత్సా,ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, డీజీఎంలు ఆనంద్ కుమార్,మల్లయ్య, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం ఎమ్మెల్యే మాయ మాటలు

### ఏఎంసీ చైర్మన్

**బోథ్, అక్టోబర్ 13(జనంసాక్షి):** స్థానిక ఎన్నికలో గెలుపు కోసం బోథ్ ఎమ్మెల్యే బోథ్ ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగయ్య అన్నారు..సోమవారం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మాట్లాడుతూ బోథ్ లో సెంట్రల్ లైటింగ్ కొరకు 18 కోట్లు సుందరీకరణకు 10 కోట్లు మంజూరు చేయించాలని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. గతంలో ఇన్చార్జి మంత్రిగా ఉన్న సీతక్కకు ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని దీనిని నేనే తెచ్చాను అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.బోథ్ పట్టణానికి కనీసం తన కోటలో 18 ఇల్లు కూడా ఇవ్వలేదని దీనిని ప్రజలు గమనించాలన్నారు.అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు.కార్యక్రమంలో అధికార ప్రతినిధి చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ ఉమేష్, రజియా బేగం,అహ్మద్ ,మహమ్మద్, భోజన్న, రాజశేఖర్,అరుణ్ రెడ్డి, షకీర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం పటేల్

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** మున్నూరు కాపులు ఐక్యంగా బహుజనుల సహకారంతో రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని ఉమ్మడి వరంగల్ మున్నూరు కాపుల ఆత్మీయ సమావేశములో రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ పాల్గొని ప్రసంగిస్తూ అన్నారు. వరంగల్ వజ్రా గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రావు పటేల్ మరియు అపెక్స్ కన్వీనర్ మీసాల చంద్రయ్య పటేల్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు నీలం రాజు కిషోర్ పటేల్ ,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యదర్శులు ఇతర పదాధికారులు , వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నియోజకవర్గ కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు ,ముఖ్యమైన కుల పెద్దలందరూ ఇట్టి సమావేశానికి హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో పుట్టం పురుషోత్తం రావు మాట్లాడుచు మెంబర్షిప్ డ్రైవ్ లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మున్నూ రు కాపు కుటుంబ సభ్యులు అందరూ తప్పకుండా లైఫ్ మెంబర్ సభ్యత్వం తీసుకోవాలని కోరినారు దానివల్ల రాబోవు రోజులలో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలియజేసినారు ఆ కార్డ్ తోని మన మున్నూరు కాపు హాస్పిటల్స్లో మీ అందరికీ ఉపయోగాలు ఉంటాయని తెలియజేసినారు. మీ అందరి సూచన సలహాలు తీసుకొని తప్పకుండా మున్నూరు కాపు కులాన్ని ఐక్యం చేయడానికి నా సాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. అపెక్స్ కన్వీనర్ మీసాల చంద్రయ్య మాట్లాడుచు సంఘ నిర్మాణంలో నేను కీలకపాత్ర వహిస్తానని తెలంగాణ రాష్ట్ర సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారురాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు నీలం రాజు కిషోర్ మాట్లాడుచు ఈ యొక్క మెంబర్షిప్ డ్రైవ్ చేసుకుంటూ సంఘము యొక్క వివరాలాన్ని ఒక యాప్ లో పొందుపరిచి అందులో విభాగాల వారిగా డాక్టర్లు , లాయర్స్ , అన్ని విభాగాల వారీగా అందరికి అందుబాటులో తీసుకు వస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేసినారు . సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, పోతు కుమారస్వామి, గడ్డం రమేష్ , ఈవి శ్రీనివాస్, మంద ఐలయ్య, తోట వెంకటేశ్వర్లు, కొరొబోయిన సాంబయ్య, కందుల సృజన్ కాంత్ , కామిశెట్టి కోటేశ్వరమ్మ , బోజ్జం రమేష్ , పోతు కుమార స్వామి, కనుకుంట్ల రవి , , జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్, పోగుల సారంగపాణి ,తోట తిరుపతయ్య, నల్లెల సురేందర్ , పెంచాల గోపన్న , పాటి శ్రీనివాస్ , ఇట్యాల హరికృష్ణ పటేల్ , పొనగంటి మల్లయ్య , ఇంకా ఇతర కుల పెద్దలు మాట్లాడుచు కులం ఐకమత్యంగా ఉండి అన్ని హక్కులను సాధించుకోవాలని తెలియజేసినారు .సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం మరి అన్ని జిల్లాల కోఆర్డినేటర్స్ అధ్యక్షులు ,మండల అధ్యక్షులు , కుల పెద్దలందరూ కలిసి రాష్ట్ర అధ్యక్షుడు , అపెక్స్ కన్వీనర్ వీరి ఇరువురిని ఘనంగా సన్మానించారు.



# పొదుపు సంఘంతో కుటుంబానికి భరోసా

- పొదుపు సంఘాలు నిరుపేదలకు వరం
- చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్
- అనారోగ్యంతో చనిపోయిన షేక్ మౌలాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూర్, అక్టోబర్ 13 (జనంసాక్షి):** హౌజు బుజుర్గు గ్రామంలో చేయూత పురుషుల పొదుపు సంఘం సభ్యులుగా కొనసాగుతూ అనారోగ్యంతో అకాల మృతి చెంది. కుటుంబ యజమానిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి సంఘ పాలకవర్గం ఆధ్వర్యంలోఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడు తూ నిలువ నీడలేని పేదలు రెక్కాడితే తప్ప డొక్కాడని పరిస్థితుల్లో సరైన ఆహారం తినక అనారోగ్యం పాలై ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారి కుటుంబాలు దిక్కులేని పరిస్థితుల్లో ఉంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పొదుపు సంఘాలు ఏర్పాటుచేసి ఆర్థికంగా బలోపేతం చేయుటకు సంఘాల ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకొరకు ఉపయోగపడే విధంగా ఆలోచన చేసి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన షేక్ మౌలాలి నామిని జైనబి కి ?20000/ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సయ్యద్ మౌలా సంఘ పాలకవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సయ్యద్ కరీం, బొడిగ రాంబాబు, నీలం కుమార్, సయ్యద్ మౌలా, సయ్యద్ యాకూబ్, శ్రీపతి శోభ, మంగళపల్లి రజిత పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థిని సాత్విక

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బహుమతి ప్రధానం

**కాటారం, అక్టోబర్ 13, (జనంసాక్షి):** హైదరాబాద్ లోని డా.మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఆదివారం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టాలెంటోత్సవ్ 2025లో కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని కే.సాత్విక తన ప్రతిభ చాటింది. పప్పెట్ షో విభాగంలో విజేతగా నిలిచి మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు, మెడల్, సన్మానం అందుకుంది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 2500 మంది విద్యార్థులు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని సాత్విక విజేతగా నిలవడం పట్ల మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్య సలహాదారుడు రామ్ కమల్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అకెళ్ల రాఘవేంద్ర, డాక్టర్ రాధాలు ప్రత్యేకంగా అభినందించారు. దేశవ్యాప్తంగా పట్టణాలలోని ప్రముఖ స్కూల్స్ నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో సాత్విక విజేతగా నిలిచేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు బీఏరావు, అక్బర్, లావణ్యలను, ప్రోత్సహించిన తల్లిదండ్రులు కోమల, కుమారస్వామిలను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితలు అభినందించి సన్మానించారు. ఆదర్శ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడం వల్లనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ పబ్లికేషన్స్ ఎండీ చంద్రశేఖర్, ప్రతినిధులు అనంత లక్ష్మీ, సాయిశాంత్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసపురిత విధానాలతో

## బీసీలకు తీవ్ర అన్యాయం

### బీజేపీ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్



**పాలకుర్తి అక్టోబర్ 13 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేని పెస్టో లో కామారెడ్డి సభలో బీసీ లకు 42% శాతం డిక్లరేషన్ ప్రకటించి. మోసపూరిత వాగ్దానాలతో బీసీలను మోసం చేస్తుందని. బిజెపి జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ విధానాలను ఎండగ డితే, బిసి లకు 42% శాతం అమలు చేస్తూ జీవో,9 ద్వారా ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని.ఆర్థిక, ఉద్యోగ,విద్య రంగాల్లో వెనకబడ్డ బీసీలకు రిజర్వేష న్లు పెంచిన ప్రతిసారి వ్యతిరేకులకు అవకాశం కల్పిస్తూ కోర్టు ద్వారా అడ్డుకో వడం జరుగుతుందని అన్నారు. చట్టబద్దత లేని జీవోలు విడుదల చేసి బీసీలను మభ్యపెట్టి ఎలక్షన్లో ఓట్లు పొందలని కుట్ర పురితమైన ఆలోచన విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు.ఇప్పటికైనా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేసి చట్టబద్దత కల్పించి ఎన్నికలు నిర్వహిం చాలని అన్నారు. సమగ్ర బీసీ కులగణన సర్వే ఆధారాల తో సుప్రీం కోర్ట్ లో నిరూపించి జనా భా దమాషా ప్రకారం గా 42% శాతం రిజర్వేషన్లు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై విజ్ఞత చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక ఎలక్ష న్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సామాజిక వర్గాలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# క్యాటరింగ్ బిల్లు చెక్కును దుర్వినియోగం

## చేశారంటూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

### కాంట్రాక్టర్ ఎండి సల్మాన్



**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో క్యాటరింగ్ టెండర్ బిల్లు చెక్కును తనకు తెలియకుండా వేరే వారి పేరుతో విత్డ్రా చేశారంటూ కాంట్రాక్టర్ మహమ్మద్ సల్మాన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కలిసి ఫిర్యాదు చేశారు. మహబూ బాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ సల్మాన్ గూడూరు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి క్యాటరింగ్ టెండర్ కాంట్రాక్టర్గా పని చేశారు. విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు విధి నిర్వర్తించినప్పటికీ, రూ.75, 000/- రూపాయల ఇఎండి మొత్తాన్ని ఇప్పటికీ ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఏప్రిల్ నెల బిల్లుకు సంబంధించిన చెక్కును తమ కు తెలియకుండానే పాఠశాల ప్రిన్సిపాల్ వేరే వ్యక్తి పేరుతో రాయించి విత్డ్రా చేసుకున్నారని మార్చ్ వరకు బిల్లులు తమ పేరుతో ఇచ్చారని ఏప్రిల్ బిల్లు మాత్రమే ఇలా దుర్వినియోగం చేశారని సల్మాన్ ఆవేదన వ్యక్తం చేశారు . తన బిల్లును అన్యాయంగా మళ్లిం చిన పాఠశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకొని, తమకు రావలసిన మొత్తాన్ని వెం టనే చెల్లించి తమకు న్యాయం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ను విన్నవించారు.

# బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి



**మహదేవపూర్ అక్టోబర్ 13 (జనంసాక్షి):** బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని చోటు చేసుకుంది, మహదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ తెలిపిన వివరాల మేరకు కాటారం మండల ం నస్తూర్ పల్లి గ్రామానికి చెందిన పూలాల మల్లయ్య వయస్సు 42 అనే వ్యక్తి శుక్రవారం అంబట్ పల్లి గ్రామంలో బంధువు మరణించగా అంత్యక్రి యలకు హాజరై కార్యక్రమం అయినా అనంతరం తిరిగి బయలుదేరి సూరారం సబ్ స్టేషన్ వద్ద అడవి పంది అడ్డు వచ్చి బైకును ఢీకొట్టడంతో అక్కడే పడిపోయినట్లు బంధువులు తెలిపారు.108 సహాయంతో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రి చికిత్స అనంతరం మెరు గైన వైద్య కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు, చికిత్స పొందుతూ ఆదివారం తృతీయ శ్వాస విడిచారు. మృతిడి భార్య పూలాల ప్రమీల ఫిర్యాదు మేర కు కేసునమోదు దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ పోలీసులు తెలిపారు.

# దశదినకర్మలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**టేకుమట్ల అక్టోబర్ 13 (జనంసాక్షి):** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామ వాస్తవ్యులు, మాజీ సర్పంచ్ బిల్లకంటి ఉమేందర్ రావు మాతృమూర్తి కీ.శే సుగుణమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్ని,ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం కీ.శే గుండెబోయిన కనుకమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు . ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు విద్యా, చట్ట పరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

● **జూనియర్ సివిల్ జడ్జి కుమారి హారిక..**

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 13 (జనం సాక్షి) :** ఆడపిల్లలు తమ హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని జీవితానికి దోహదపడే విధంగా అవగాహన కలిగి ఉండాలని వరంగల్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి హారిక అన్నారు. సోమవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, వంచనగిరి,లో బాలికలకు విద్య, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వరంగల్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి హారిక మాట్లాడుతూ "ఆడపిల్లలకు తమ




హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత తప్పనిసరి ఉందని తెలిపారు. లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం సమాజంలోని బాలికలందరూ విజ్ఞానవంతులై, చురుకుగా వ్యవహరించాలని సూచించారు. బాల్యవివాహాలను నిరోధించి, హింస నుంచి వారిని రక్షించడానికి కుటుంబం, మిత్రులు, ఉపాధ్యాయులు అంతా కృషి చేయాలని సూచించారు. బాలికలపై ఎటువంటి అత్యాచారాలు జరిగినా, వేధింపులకు గురైనా 1098, 100 నెంబర్లకు 9391907362 నెంబర్లకు సమాచారం అందిస్తే సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపడతారని తెలిపారు. బాలికా సంరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తాయని, ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలను న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ "గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారితో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిర్మోహమాటంగా తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని లేదా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి సలహాలు, సూచనలను పొందాలని సూచించారు.



# కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం : వెంకటరెడ్డి

● **మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**మంగపేట అక్టోబర్ 13(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి ప్రతి కార్యకర్తను ఎల్లవేళలా కంటికిరెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ల సూచనల మేరకు మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కుదురుపాక సమ్మక్క ఇటీవల మృత్యువాత పడ్డారు. అలాగే తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన వట్టం శ్రీను ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందగా అయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి మృతుల కుటుంబాలకు చెరో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ మాసిరెడ్డి వెంకట్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో దామెర సారయ్య, కారుపోతుల నర్సయ్య, బూర్గుల సతీష్, మార్పుల దయాకర్ రెడ్డి, ఎర్రబాల నర్సయ్య, చందూ పాషా, మేడిద సతీష్, ఎలగొండ వినోద్, జబ్బ అశోక్, కొమ్మరబోయిన మల్లేష్, చింత మహేందర్ రెడ్డి, చిక్కుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయాన్ని దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్ రోహిత్

**ఆత్మకూర్, అక్టోబర్ 13 (జనం సాక్షి):** హన్మకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి పంచకూట శివాలయం ను హన్మకొండ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ సోమవారం సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి కళా సంపద విచ్చినం కాకుండా ఆలయాన్ని పునం నిర్మాణం చేశారని తెలిపారు. త్వరలోనే తిరిగి ఆలయాన్ని సందర్శిస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట ఆత్మకూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఫరూక్ అర్చకుడు శ్రావణ శర్మ ఆలయ కమిటీ అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# రేవా మహబూబాబాద్ జిల్లా కమిటి ఏర్పాటు

● **అధ్యక్ష,కార్యదర్శులుగా బద్రి నారాయణ, కిషన్ నాయక్**

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 13(జనం సాక్షి):** రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) మహబూబాబాద్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశము విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించడమైనది .ఈ సమావేశంలో రేవా అధ్యక్షులుగా సంక బద్రి నారాయణ , ప్రధాన కార్యదర్శిగా గుగులోతు కిషన్ నాయక్ , కోశాధికారిగా గుదే చంద్రమౌళి అదేవిధంగా 10 మంది సభ్యులచే కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి బద్రి నారాయణ అధ్యక్షత వహించగా ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తరఫున ఆర్ వి చలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బకాయిలను ప్రభుత్వము వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ సుమారుగా 40 సంవత్సరాలు వివిధ రంగాలలో పనిచేసి సేవలందించిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తాము దాచుకున్న పొదుపు డబ్బులను కూడా ప్రభుత్వము చెల్లించకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ , సిఐ అంబటి రవీందర్ ,ఎమ్మార్వో యోగేశ్వరరావు , మురళీధర్ స్వామి ,పద్మావతి , లక్ష్మీ , దేశబోయిన పద్మావతి, రవీందర్ రమేష్ బాబు, పల్లె వెంకన్న గోవర్ధన్ సుంకరి వెంకటేశ్వర్లు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.





# భూ సమస్య పరిష్కరించాలని పెద్దనపల్లి రైతుల వినతి

**కాసిపేట, అక్టోబర్ 13 (జనం సాక్షి) :** కాసిపేట మండలంలోని పెద్దనపల్లి శివారులోని మా భూ సమస్య పరిష్కరించాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ సునీల్ కుమార్ కు ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందించారు. సాగు చేసుకుంటున్న భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు వచ్చి మా భూమంటూ ఇబ్బందులు పెడుతున్నారని, ఫారెస్ట్ శాఖ అధికారులు మా జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలని పెద్దనపల్లి రైతులు కోరారు. కాసిపేట మండలంలోని పెద్దనపల్లిలో 1977లో మాకు లావన్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేశారని, ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, భూమిలో ఫారెస్ట్ అధికారులు దౌర్జనంగా ఖనీలు వేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎస్టీ, ఎస్సీలకు అందించిన భూమిని . వ్యవసాయం చేసుకునే విధంగా, ఫారెస్ట్ అధికారులు మా జోలికి రాకుండా ఉత్వర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడిపెల్లి తిరుపతి, మేడ సమ్మయ్య,రైతులు తిరుపతి, దేవక్క, ధర్మయ్య, వెంకటస్వామి, తిరుపతి, రామకృష్ణ, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మాజీ ఎంపీటీసీ కుటుంబానికి ఆర్థిక సహాయం

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 13 (జనంసాక్షి) :** ఇటీవల గుండెపోటుతో మరణించి దుగ్గొండి మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల సాయి కుమార్ దశ దినకర్మ దేశాయిపల్లి గ్రామంలో జరగగా వారి కుటుంబాన్ని వరంగల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ పరామర్శించే నివాళులర్పించారు. యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో కలిసి ఉండే వ్యక్తి ఆకస్మాతుగా మరణించడంతో పెద్ద దిక్కును కోల్పోయిన సాయి కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మాజీ ఎంపీటీసీ గా చేసిన సేవలను గుర్తుంచుకొని మానవతా దృక్పథంతో పార్టీలకు అతీతంగా శంబయ్యపల్లి గ్రామస్తులు స్వచ్ఛందంగా ముప్పై ఒకవెయ్యి ఆరువందల



రూపాయలను సేకరించి సాయి కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితో పాటుగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు వంగేటి అశోక్ కుమార్, పెండ్యాల రాజు, ఇరువురు కలసి ముప్పై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలి

● **ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు..**

**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (జనం సాక్షి):** జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలను మూడు రోజుల పాటు ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె. అనిల్ కుమార్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. వసతి గృహాల పరిస్థితులపై కలెక్టర్ ఆదేశాలు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో నేడు రేపు ఎల్లుండి మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలి. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, పరిసరాలను పరిశీలించి, ప్రస్తుత పరిస్థితులను గమనించాలని తెలిపారు. వసతి గృహాల నిర్వహణపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించడంతో పాటు విద్యాబోధనను బలోపేతం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన 46 దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వాటి పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత విభాగాలకు చెందిన అంశాలు అయితే వాటిని వెంటనే పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంకి చెందిన ఎస్. నారాయణ ం స్థానిక పాఠశాల పనుల బిల్లులు విడుదల చేయాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కాంటిజెంట్ వర్కర్లు 2021-22 తర్వాత జీతభత్యాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఆమంచి లక్ష్మి ఇందిరమ్మ హౌస్ స్కీమ్ పరిధిలో తనకు గృహ ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను కోరారు.

# అలుగు పోస్తున్న కటాక్షపూర్ చెరువు

**ఆత్మకూరు, అక్టోబర్ 13 (జనం సాక్షి):** వరంగల్ ములుగు ప్రధాన రహదారిలో ఉన్న కటాక్ష పూర్ పెద్ద చెరువు ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మత్తడిలో పడుతున్న



గుంతలతో ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి కావడంతో రవాణా ఎక్కువగా ఉండటం క్రషర్లు, ఇసుక లారీలు, మట్టి క్వారీలకు సంబంధించిన లారీలు నిత్యం ఓవర్ లోడ్ తో వెళ్ళటం కారణంగా రోడ్డు తొందరగా గుంతలు పడుతున్నాయి. రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.